## క్లుప్తంగా

### రేపు నీటి సరఫరా నిలిపివేత

భువనగిరిటౌన్ : హైదరాబాద్‌లోని ఈసీఎల్ పరిధిలో గల దమ్మాయిగూడెంలోని సైనిక్‌పురి నుంచి వచ్చే వాటర్ పైప్‌లైన్‌కు సంబంధించిన మరమ్మతుల కారణంగా ఈ శుక్రవారం, శనివారం మున్సిపాలిటీ పరిధిలో నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

### ఇంటింటా ఇన్నోవేటర్‌పై అవగాహన

భువనగిరి : పట్టణంలోని వెన్నెల కళాశాలలో బుధవారం ఇంటింటా ఇన్నోవేటర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాముఖ్యత గురించి ప్రభుత్వ పాఠశాలల ఫిజికల్, బయో సైన్స్ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వడ్డేపల్లి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

### నూతన కమిటీల ఎన్నిక

భువనగిరి : పట్టణంలోని రెడ్ క్రాస్ కమిటీ భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రెడ్ క్రాస్ పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా వెల్లంకి పురుషోత్తంరెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశం, కార్యదర్శిగా గడ్డం శ్రీనివాస్, కోశాధికారిగా కందుల శ్రీనివాస్, డైరెక్టర్లుగా చంద్రశేఖర్, జిట్టా భాస్కర్‌రెడ్డి, ఎండీ సుజావుద్దీన్, నర్సిరెడ్డి, రఘునందన్, బండారు శ్రీనివాస్‌రావు, రఘుబాబు, లింగాకిరణ్ ఎన్నికయ్యారు. కమిటీ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో షేక్ హమీద్ పాష, రాంబాయి పాల్గొన్నారు.

**నూతన ధర్మకర్తల మండలి..**

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయ నూతన ధర్మకర్తల మండలిని బుధవారం పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షునిగా భారత ఆంజనేయులు, ప్రధానకార్యదర్శిగా అంకం యాదగిరి, కోశాధికారిగా ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలుగా చిక్క వెంకటేశం, గుర్రం కృష్ణ, జిట్ట చంద్రమౌళి, మెరుగు యతీనందం, నక్క రాంచంద్రం, ఆటిపాముల నాగేశ్, పెండెం పాండు, బడుగు బాలమణి, గుండు జయలక్ష్మి, దునక పద్మావతి, పొట్టబత్తిని శిరీష ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, చండీకేశ్వర్, వెంకటేశం, రమేశ్, కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, భారత లవకుమార్, గుజ్జ సత్యనారాయణ పాల్గొన్నారు.

**గీతా మందిరం కమిటీ..**

చౌటుప్పల్ : మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలోని శ్రీకృష్ణ గీతా మందిరం సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం యాదగిరి, ఉపాధ్యక్షుడిగా జెల్ల శ్రీశైలం, ప్రధానకార్యదర్శి పొట్టబత్తిని పురుషోత్తం, సహాయకార్యదర్శిగా అల్మాసిపేట రామకృష్ణ, కోశాధికారిగా మాచర్ల సుదర్శన్, సభ్యులుగా దొంత బాలనర్సింహ, వనం కృష్ణ, పర్వతాల శ్రీనివాస్‌రెడ్డి, పిల్లలమర్రి మురళి, జెల్ల సత్యనారాయణ, దేవులపల్లి లక్ష్మణ్‌మూర్తి, పెండెం శివకుమార్, జెల్ల రాఘవేంద్ర ఎన్నికయ్యారు. కార్యక్రమంలో వర్కాల సత్యనారాయణ, బోగ మాధవులు, మాజీ సర్పంచ్‌లు గడ్డం నర్సింహ, మాచర్ల కృష్ణ, జయశంకర్, కొలను మధు, బాలరత్నం తదితరులు పాల్గొన్నారు.

### వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదగాలి

చౌటుప్పల్ : వీధివ్యాపారులు ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం వీధి వ్యాపారులతో ప్రత్యేకంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, మేనేజర్ లింగయ్య, బి.కవిత, రిసోర్స్‌పర్సన్‌లు, మహిళా సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వేముల వీరేశానికి సన్మానం

చౌటుప్పల్ : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో బుధవారం డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా చేనేత ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, కార్మికుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినందుకు కృతజ్ఞతలు తెలిపారు. చేనేతరంగ రుణాలను మాఫీ చేయించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్, నేలపట్ల చేనేత సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి శ్రీనివాస్, ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డు మెంబర్ భారత వాసుదేవ్, ఉమ్మడి జిల్లా చేనేత సంఘాల అధ్యక్షుడు అప్పం రామేశ్వరం, నాయకులు పున్న జగన్‌మోహన్, గంగుల రాజిరెడ్డి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## • నిరుపయోగంగా అతిథిగృహం

గుండాల : మండల కేంద్రానికి ఎవరైనా అధికారులు, రాష్ట్ర, జిల్లా స్థాయి ప్రజాప్రతినిధులు వస్తే విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా నిర్మించిన అతిథి గృహం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. 2008 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం ఎన్ఎస్ఎస్ నిధులు రూ.10లక్షలతో మండల కేంద్రంలో అతిథి గృహాన్ని నిర్మించారు. గత కొన్నేళ్లుగా కనీస నిర్వహణ లేకపోవడంతో అతిథి గృహం వినియోగానికి దూరమైంది. అతిథి గృహ ఆవరణలో పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగి విషసర్పాలకు నిలయంగా మారింది. అతిథ్రిహంలోని ఫర్నిచర్ పూర్తిగా ధ్వంసమయ్యాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అతిథిగృహానికి మరమ్మతులు చేపట్టి కంప చెట్లు, పిచ్చిమొక్కలు తొలగించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



నిరుపయోగంగా ఉన్న అతిథిగృహం

## • ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉంది. రక్షణ గోడ లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పక్క నుంచి వెళ్లేందుకు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దీంతోపాటు మండల కేంద్రంలోని పలు ప్రాంతాల్లోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ గోడలు లేకపోవడమే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్ల ఎర్త్ వైర్లు కూడా ప్రమాదకరంగా వేలాడుతూ కనిపిస్తున్నాయి. ప్రమాదాలు జరగకముందే ఈ సమస్యలను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



పీహెచ్‌సీ పక్కన రక్షణ గోడ లేకుండా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

# తల్లిపాలతో రోగ నిరోధక శక్తి

ఆలేరురూరల్ : తల్లి పాలతో శిశువులో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని సీడీపీఓ చంద్రకళ, సూపర్‌వైజర్ ఉమారాణి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలేరు పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు, గర్భిణులకు తల్లిపాల ప్రాధాన్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా బిడ్డకు సరిపడా పాలు ఉండాలంటే గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పాలు, చేపలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ప్రసవమైన గంటలోనే వచ్చే ముర్రుపాలను శిశువుకు ఇవ్వడంతో వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఆండాలు, లక్ష్మి పాల్గొన్నారు.

**తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలి**

ఆత్మకూరు(ఎం): తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఐసీడీఎస్ మోత్కూరు ప్రాజెక్టు మండల సూపర్ వైజర్ జ్యోతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులను, బాలింతలకు తల్లి పాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలన్నా రు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు ధనమ్మ, శ్రీవాణి, యశోద, మంగమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

గుండాల : తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్ బేగం అన్నారు. బుధవారం మండలంలోని బండ కొత్తపల్లి గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు గర్భిణులకు, బాలింతలకు ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో పలువురు అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.



ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి



గుండాల : అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షమీమ్‌బేగం

# హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

భువనగిరి : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో జరిగిన పట్టణ విస్తతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు బంధు, రైతు భరోసా పేర్లతో పెట్టుబడిసాయం అందిస్తామని ఇప్పటివరకు అందించ లేదని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, చందా మహేందర్ గుప్తా, వే ముల అశోక్, చందుపట్ల వెంకటేశ్వరరావు, విజయభాస్కర్, శ్రీనివాస్, సుర్వి లావణ్య, వైజయంతి, లక్ష్మీనారాయణ, భిక్షపతి, కపిల్, ఉపేందర్, కృష్ణచారి, శ్రీశైలం, సంతోష్ పాల్గొన్నారు.

**గెలుపే లక్ష్యంగా పని చేయాలి**

రామన్నపేట : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యుడు దోనూరి వీరారెడ్డి కోరారు. బుధవారం రామన్నపేటలో జరిగిన పార్టీ మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి మొగులయ్య, ప్రభాకర్‌రావు, సుభాష్, రామలింగం, పద్మారెడ్డి, సంజీవరెడ్డి, యాదయ్య, మధుకర్‌రెడ్డి, సత్యనారాయణ, రాజ్‌కుమార్, కంబాలపల్లి సైదులు, రాపోలు రమేష్, నరేష్, సుర్వి మల్లేశం, బండమీది సుధాకర్, జ్యోతి పాల్గొన్నారు.



భువనగిరి : బీజేపీ జెండా ఎగురవేస్తున్న పట్టణ కమిటీ అధ్యక్షుడు బలరాం

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు , ఉపాధ్యాయులు

భువనగిరి : పట్టణంలోని చైతన్య విద్యాలయంలో 1995–96బ్యాచ్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, లక్ష్మారెడ్డి, సత్యనారాయణరెడ్డి, రఘుపతి, శివ, చారి, ఆలె భాస్కర్, రమేష్, నరేందర్‌రెడ్డి, రవిరాజ్, శేఖర్, ప్రకాష్, సంతోష్, వేణు, నాగేందర్, సునీల్, రాజేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# అక్రమార్కులను కాపాడేందుకు ప్రయత్నాలు

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో అక్రమాలకు పాల్పడిన ఉద్యోగుల ను కాపాడేందుకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రయత్నం చేస్తున్నారని.. అందుకే దేవస్థానం ఉద్యోగుల బదిలీలు నిలిపివేయాలని అసెంబ్లీలో ప్రస్తావించారని బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ కురుమ ఆరోపించారు. బుధవారం పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రి దేవస్థానం ఉద్యోగుల పిల్లల విద్యా సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకుని వారి బదిలీలను నిలిపివేయాలని చెప్పడం హాస్యాస్పదం అన్నారు. ఆలయ ఉద్యోగులను బదిలీ చేయాలని గురువారం భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కాధూరి అచ్చయ్య, మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యనారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, పట్టణ ఉపాధ్యాక్షులు బందారపు మల్లేష్, బీజేవైఎం పట్టణ, మండల అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, మధు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్, సుడుగు రాజిరెడ్డి, అశోక్, ఆలేటి కర్ణ, అజయ్, సురేష్, విజయ్, రాములు, సూధగాని శివ, కర్రె శ్యామ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కర్రె ప్రవీణ్

# వివక్ష లేని సమాజం కోసం కృషి చేయాలి

మోటకొండూర్: వివక్ష లేని సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలి తహసీల్దార్ శాంతి లాల్ అన్నారు. బుధవారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి సామాజిక తారతమ్యాలు లేకుండా సమానత్వ విలువలను కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు సోదర భావాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పాండు, ఆర్ఐ ఆర్‌వి రామారావు, సురపంగ శివలింగం, ఆనంద్, మల్లేషం పాల్గొన్నారు.

**పనకబండలో పౌరహక్కుల దినోత్సవం**

మోత్కూరు : మండలంలోని పనకబండ గ్రామంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ఆర్ఐ దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన బుధవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ , బాలికల హస్టల్ వార్డెన్ ప్రసన్న, దళితులు భూపాల్, నాగార్జున్, అనిల్, లచ్చయ్య, యాదగిరి, కిష్టయ్య, స్వామి, పరశురాములు, ఎల్లయ్య, డేగయ్య, మల్లయ్య, అంగన్‌వాడీ టీచర్లు రేణుక, నవ్య పాల్గొన్నారు.





మోటకొండూర్ : సమావేశంలో పాల్గొన్న తహసీల్దార్ శాంతిలాల్

# రక్తదానం.. ప్రాణదానంతో సమానం

భువనగిరి క్రైమ్ : రక్తదానం.. ప్రాణదానంతో సమానమని జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్‌రావు అన్నారు. ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎండీ.ఇస్మాయిల్ ప్రథమ వర్ధంతి సందర్భంగా బుధవారం భువనగిరి కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బబ్బూరి హరినాథ్, గౌడ్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వంచ దామోదర్‌రెడ్డి, గోరుపల్లి శ్రీనివాస్ రెడ్డి, పైళ్ల లింగారెడ్డి, శ్రీకాంత్, వారాల నర్సిరెడ్డి, కుక్కదూవు సోమయ్య, బొల్లెపల్లి కుమార్, చింతల రాజశేఖర్, జంగారెడ్డి, బొల్లు కిషన్, నేహాల్, అఫ్రోజ్ ఖాన్, హమీద్ పాల్గొన్నారు.



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న జడ్జి నాగేశ్వర్‌రావు

## నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే వినతి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధి లో మున్సిఫ్ కోర్టు మంజూరు చేయాలని..తుంగతుర్తి, అడ్డగూడూరు మండలాల్లో ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మందుల సామేల్ బుధవారం అసెంబ్లీ సమావేశం మందిరంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కో రారు.



సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

## ఇస్మాయిల్ ఆశయసాధనకు పోరాడాలి

భువనగిరిటౌన్ : ఇస్మాయిల్ ఆశయసాధనకు పోరాడాలని సీపీఎం సీనియర్ నాయకుడు సంగు నరేందర్, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. బుధవారం సీపీఎం కార్యాలయంలో ఇస్మాయిల్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇస్మాయిల్ మృతి సీపీఎం పార్టీకి తీరని లోటన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గద్దె నరసింహ, ఎదునూరి మల్లేశం,డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అన్నంపట్ల కృష్ణ, ఎంఏ ఇక్బాల్, లతీఫ్, చింతల శివ, ఈర్ల రాహుల్, ఆదినారాయణ, శంకర్, విజయ్ కుమార్, హరినాథ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు అనుమానిత యువకుల అప్పగింత

బీబీనగర్: మండల పరిధిలోని జైనపల్లి గ్రామ చెరువు సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఐదుగురు యువకులను బుధవారం గ్రామస్తులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. చెరువు సమీపంలో యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో గ్రామస్తులు వారిని విచారించగా పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. దీంతో అనుమానం వచ్చి డయల్ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే ఎస్ఐ రమేశ్ స్పందించి పోలీస్ సిబ్బందిని గ్రామానికి పంపించి ఆ యువకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు వి.కోటేశ్వర రావు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో బుధవారం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా, డివిజన్ నాయకులు బేజాడీ కుమార్, రాజయ్య, సుదర్శన్, ఆర్ సీత, అఖిలపక్షం కన్వీనర్ పసుపునూరి వీరేశం, చెక్క వెంకటేష్, ఎండీ సలీం, బాబు, బేతి కృష్ణహరి, నర్సింహులు, బాంబె రవి, పాండరి, లత, రాఘవరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'గత ప్రభుత్వ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోంది'

భువనగిరిటౌన్ : గత ప్రభుత్వ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ అన్నారు. బుధవారం ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద జరుగుతున్న ధర్నాకు జిల్లా నుంచి తరలి వెళ్తున్న కార్మికుల వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, వెంకటేష్, సామల భాస్కర్, తారాల ఉపేందర్, ఏడ్ల నరేష్, గోర్ల లక్ష్మణ్, ఎండీ షరీఫ్, జిన్నా నర్సింహా, కొత్త కృష్ణ, బస్వయ్య, మామిండ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ వెంకటేశ్వర్లు

రామన్నపేట : గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని సీఐ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని ఇంద్రపాలనగరంలో లయన్స్‌క్లబ్, యశోద ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని, . నల్లగొండ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, డాక్టర్లు శ్రీధర్, ప్రతిభ, సంతోష్, ఉమాదేవి, మాజీసర్పంచ్ పూస బాలనర్సింహ, పంచాయతీ కార్యదర్శి రసూల్ క్లబ్ కోశాధికారి పనకంటి భాస్కర్‌రావు, యాపాల క్రిష్టారెడ్డి, సిద్దప్ప, బొడ్డు వెంకటేశం, సూర్యనారాయణ, గోవర్దనాచారి, శంకరయ్య, పరమేష్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

రామన్నపేట : బీఆర్ఎస్ పాలనలో రామన్నపేటలో జరిగిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ జిల్లా నాయకుడు జినుకల ప్రభాకర్ అన్నారు. బుధవారం తన నివాసగృహంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రామన్నపేటకు కోర్టు నిర్మాణానికి గత ప్రభుత్వ హయాంలో భూమిని సేకరించినట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేయడం తగదన్నారు. కార్యక్రమంలో పట్టణఅధ్యక్షుడు ఎండీ జమీరొద్దిన్, వనం చంద్రశేఖర్, గోదాసు పృథ్వీరాజ్, ఆకవరపు మధుబాబు, జెల్ల వెంకటేశం, ఎండీ అక్రం, భిక్షపతి, సాల్వేరు లింగం,లెంకల ప్రవీన్, కోట సుధాకర్, కూనూరు క్రిష్ణ, అజార్, ప్రసాద్, శివ, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలోని 31వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.రామాంజులరెడ్డి, మజహర్, ఏజాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహిస్తేనే గుర్తింపు

భువనగిరి క్రైమ్ : అంకితభావంతో విధులు నిర్వహిస్తే గుర్తింపు వస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు అన్నారు. బుధవారం భువనగిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఉద్యోగి జె.నరసింహ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి సన్మాన అభినందన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రధాన సీనియర్ జడ్జి వి.మాదవిలత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, ఏట రాంకోటి, అసోసియేషన్ అధ్యక్షుడు కె.వెంకట్‌రెడ్డి, అనిల్, పలువురు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**చంద్రశేఖర్‌కు సన్మానం..**

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామాజిక ఆరోగ్య అధికారి తూంకుంట చంద్రశేఖర్ పదవి విరమణ సన్మానోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ యశోదలు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ పరిపూర్ణాచారి, డాక్టర్ జయలక్ష్మి, డాక్టర్ సుమన్‌కళ్యాణ్, డాక్టర్ అలివేలు, డాక్టర్ కాంతంరాజు, జ్యోతి, శ్రీవాణి, వసంతకుమారి,అశోక్, మహేష్, శ్రీనివాస్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## యాదాద్రిని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దే



మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట : యాదాద్రిని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. యాదగిరిగుట్టలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు యాదాద్రి ఆలయాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. దేవస్థానం ఉద్యోగుల బదిలీలు చేయాలని గతంలో చెప్పిన బీర్ల ఐలయ్య ఇప్పుడేందుకు నిలిపివేయాలని అంటున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఆలయ ఉద్యోగుల బదిలీలు నిలిపివేసేందుకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రూ.2కోట్లు దండుకున్నారు. యాదాద్రీశుడితో రాజకీయం చేస్తున్న బీర్ల ఐలయ్య పతనం ఖాయమన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, గంజి సూర్యనారాయణ, పాండవుల భాస్కర్‌గౌడ్ పాల్గొన్నారు.

## సంక్షిప్త సమాచారం

**బాధ్యతల స్వీకరణ**

ఆత్మకూరు(ఎం): మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా వంశీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన వినియం కేరీ యాదగిరిగుట్టకు బదిలీపై వెళ్లారు.

**ఎరువుల దుకాణాలు తనిఖీ**

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్. సుజాత బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రికార్డులను పరిశీలించారు. ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని సూచించారు. అ ఆమె వెంట పీఏసీఎస్ డైరెక్టర్‌లు పుట్ట నిర్మల, ఎగ్గిరి యాదగిరి పాల్గొన్నారు.

**కొనసాగుతున్న సీపీఎం పోరుబాట**

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని 13వ వార్డులో బుధవారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ, నాయకులు ఎండీ.పాష, ఊషయ్య, మల్లేష్, ప్రకాష్, రమేష్, పాండు, అండాలు, లలిత, లక్ష్మమ్మ, వాణి, బారతమ్మ, వీరయ్య, పద్మ, హేమలత పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని పంతంగి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ధర్నా చేశారు. అనంతరం ప్రత్యేకాధికారి, తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు.

**టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్‌గా సత్యనారాయణ**

భువనగిరి రూరల్ : టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ వైస్ చైర్మన్‌గా భువనగిరి మండలం వీరవెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తొంట సత్యనారాయణ ఎన్నికయ్యారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగి ఆ సంఘం సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలి**

భూదాన్‌పోచంపల్లి : కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. బుధవారం మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామంలో ఆయా కంపెనీల్లో పనిచేస్తున్న కార్మికులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సమావేశంలో సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, బాలయ్య, రవీందర్, నరేశ్, సత్తయ్య, శ్రీను, మల్లయ్య, చారి, నర్సింహ, బాలరాజు, రాజు, ముకుంద పాల్గొన్నారు.

**క్రాప్ లోన్ క్రెడిట్ లిమిట్ పెంపు**

మోత్కూరు : మోత్కూరులోని రైతు సేవా సహకార సంఘంలో క్రాప్ లోన్ క్రెడిట్ లిమిట్‌ను రూ.1 లక్ష నుంచి రూ.లక్షా 50వేల వరకు పెంచినట్లు ఆ సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రైతు సేవా సహకార సంఘం 24వ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంఘం డైరెక్టర్లు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, మల్లయ్య, జిట్ట లక్ష్మయ్య, ఆకుల వెంకటేశ్వర్లు, సామ పద్మారెడ్డి, తాళ్లపల్లి స్వామి, బుషిపాక సుజాత, బండ పద్మ, కారుపోతుల ముత్యాలు, కె.వరలక్ష్మి పాల్గొన్నారు.

**దివ్యాంగులపై వివక్ష చూపిన ప్రభుత్వాలు**

రామన్నపేట : దివ్యాంగుల సంక్షేమానికి బడ్జెట్‌లో ఎలాంటి నిధులు కేటాయించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షచూపాయని ఎన్‌పీఆర్డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. రామన్నపేటలో బుధవారం జరిగిన ఎన్‌పీఆర్డీ జిల్లా మహాసభల ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదాద్రి దేవస్థానంలో వికలాంగులకు ఉద్యోగవకాశాలు కల్పించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎస్.ప్రకాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కోశాధికారి కొత్తపల్లి లలిత, ఉపాధ్యక్షులు బల్గూరి ఆంజనేయులు, పిట్ట శ్యాంసుందర్, తుంగ భూపాల్‌రెడ్డి, బర్ల పార్వతి, గిరిక లింగస్వామి పాల్గొన్నారు.